

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

02 జులై 2025 పేజీలు : 08


## పాడి రైతులకు శుభవార్త

■ విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని విజయ డెయిరీ పాడి రైతులకు డెయిరీ పాలక మండలి శుభవార్త అందించిందని విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయ డెయిరీ పాడిరైతులకు ప్రయోజనక రంగా ఉండేవిధంగా పాలకమండలి ఈనెల 1వ తేదీ నుండి లీటర్ పాలుకు రూ.1.50లు పెంచుతూ డెయిరీ బోర్డు నిర్ణయం తీసుకుందని, దానికి అనుగుణంగా జులై 1వ తేదీ నుండి పెంచిన పాల ధర అమల్లోకి వస్తుందని చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. ప్రతి పాడిరైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన
## పాశం శ్రీనివాస్, ఊటుకూరు నాగార్జున



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్రస్థాయి వైసీపీ యూత్ విభాగం సమావేశంలో వైస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని రాష్ట్ర వైస్సార్సీపీ యూత్ విభాగం సెక్రటరీ పాశం శ్రీనివాస్, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున మర్యాద పూర్వకంగా కలిశారు.

### ప్రభుత్వ పథకాల అమలులో
## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**అధికారులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక**




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆయా శాఖల అధికారులను హెచ్చరించారు. మంగళవారం సాయంత్రం నెల్లూరు కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీల ఫీడ్ బ్యాక్, ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధిహామీ పనులు, పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు, పింఛన్ల పంపిణీ మొదల్కొన అంశాలపై సబ్ కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, -మిగతా 2లో

### ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రంలో..
# పించన్ల పండుగ

- 68 లక్షల మంది లబ్దిదారులకు 1వ తేదీనే పింఛన్లు
- మంత్రి డాక్టర్ నారాయణ
- పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారు ఎంపీ వేమిరెడ్డి
- 42వ డివిజన్ మన్సూర్ నగర్‌లో పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి, ఎంపీ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతినెలా 1వ తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగరోజు అని, పింఛన్ల పంపిణీతో సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో కలిసి మంగళవారం ఉదయం నగరంలోని 42వ డివిజన్ మన్సూర్ నగర్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రతినెల ఒకటో తారీఖున రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ పండుగ రోజుగా చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల ఒకటో తారీకు 68 లక్షలు మంది లబ్ధిదారులకు పింఛన్లు అందజేస్తున్నామన్నారు. 1వ తేదీనే 99 శాతం పింఛన్లను పంపిణీ చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వికలాంగులకు రూ.15 వేలు అందిస్తున్నామని చెప్పారు. పింఛను పొందుతున్న లబ్ధిదారుల కళ్ళలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని, 34 వేల కోట్లు ఏడాదికి పెన్షన్లకు ఖర్చు అవుతోందన్నారు. భారత దేశంలో ఎక్కడా కూడా ఇంత పెద్ద మొత్తం చెల్లించట్లేదని చెప్పారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేస్తున్నామని, త్వరలోనే రైతులకు 20 వేలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా వున్నప్పటికీ ముఖ్యమంత్రి >> 2లో..



### మైపాడు రోడ్డు పనులను త్వరలో
# ప్రారంభిస్తాం

- గత ప్రభుత్వ తప్పిదాల వల్లే మైపాడు రోడ్డు పనులలో జాప్యం
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఆగిపోయి ఉన్న ముదివర్తిపాళెం కాజ్‌వే పనులు మొదలు పెట్టాం
- సూపర్ సిక్స్‌లో ప్రకటించిన ప్రతి హామీ అమలు చేస్తాం
- సమాజంలో అణగారిన వర్గాలకు కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టీడీపీ లక్ష్యం
- పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం చేస్తాను
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ముదివర్తిపాళెం దశాబ్దాల నాటి కలగా మిగిలినముదివర్తి - ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇందుకూరుపేట మండలం ముదివర్తి పాళెం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. స్థానిక సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులతో కలిసి ఆమె ముదివర్తిపాళెం మిక్సెడ్ కాలనీలో ఇంటింటికెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లు అందచేశారు. స్థానిక సమస్యలపై ప్రజల విన్నపాలు ఓపిగ్గా విన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుగురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఐదేళ్లలో అస్తవ్యస్తమైన పాలనా వ్యవస్థను సంస్కరించి ప్రణాళికా బద్ధంగా -మిగతా 2లో

### 7న మంత్రి లోకేష్ చేతులమీదుగా

# వీఆర్ పాఠశాల ప్రారంభం

- వీఆర్ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దారు
- మంత్రి నారాయణతో కలిసి వీఆర్ పాఠశాలను సందర్శించిన ఎంపీ వేమిరెడ్డి
- ఆర్ఎస్ఆర్ పాఠశాల ఆధునీకరణపై ఎంపీ పరిశీలన
- ఆర్థిక స్థితిమంతులు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వీఆర్ పాఠశాలను మంత్రి నారా లోకేష్ ఈనెల 7న ప్రారంభించబోతున్నారని, విద్యావ్యవస్థలో లోకేష్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారన్నారని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి నారాయణతో కలిసి నగరంలోని వీఆర్ పాఠశాలను సందర్శించారు. వీఆర్ పాఠశాలను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అద్భుతంగా తీర్చిదిద్దారని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రారంభానికి సిద్ధమైన వీఆర్సీలో వసతులు చాలా బాగున్నాయన్నారు. ప్రతి క్లాస్ రూంకు వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రిషీ వ్యాలీ పాఠశాలలో చదివానని, అంతకంటే గొప్పగా వీఆర్ పాఠశాలను మంత్రి నారాయణ తీర్చిదిద్దారన్నారు. మూతపడ్డ ప్రభుత్వ స్కూల్‌ను ఇంత అద్భుతంగా సిద్ధం చేయటం





చిన్న విషయం కాదన్నారు. వీఆర్సీలో 1050 సీట్లు ఉంటే 5 వేల అప్లికేషన్‌లు వచ్చాయని, అవకాశం రాలేదని ఎవరూ బాధపడొద్దని, వచ్చే ఏడాది తప్పకుండా అవకాశం వస్తుందన్నారు. ఇతర ప్రాంతాల్లో ఆర్థికంగా స్థిరపడిన నెల్లూరు వాసులు ప్రభుత్వ పాఠశాలల దత్తతకు ముందుకు రావాలని ఎంపీ వేమిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లాలో వీఆర్ పాఠశాల తరహాలో మరికొన్నింటిని తీర్చిదిద్దాలని అన్నారు.

**ఆర్ఎస్ఆర్ పాఠశాల పరిశీలన**

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి.. తాను దత్తత తీసుకుంటున్న ఆర్ఎస్ఆర్ పాఠశాలను మంత్రి నారాయణతో కలిసి సందర్శించారు. స్టోన్‌హౌస్‌పేటలో ఉన్న ఆర్ఎస్ఆర్ పాఠశాల పాఠశాలలో ఏర్పాటు చేయాల్సిన వసతులపై ఆరా తీశారు. త్వరలోనే అన్ని వసతులు కల్పించేందుకు ప్రణాళిక రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో కలియదిరిగారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, నగర అధ్యక్షులు మామిడాల మధు, ఎంఈఓ తిరుపాల్, ప్రిన్సిపాల్ వెంకట్రావు పాల్గొన్నారు.

# మైపాడు రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ముదివర్తి పాళెం కాజ్‌వే నిర్మాణం పూర్తయ్యాక ఇందుకూరుపేట మండల వాసులకు వరద ముప్పుతో పాటు ఉప్పునీటి సమస్య ఉండదన్నారు. రాముడు కాలువ గురించి స్థానికుల విన్నపంపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందిస్తూ.. వరద ముప్పు రాకుండా రాముడు కాలువకు ప్రొటక్షన్ వాల్ నిర్మిస్తామన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల కారణంగా నెల్లూరు–మైపాడు రోడ్డు పనులు ఆగిపోయాయన్నారు. సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి మైపాడు రోడ్డు పనులకు గ్రీన్ సిగ్నల్ పొందినట్లు ఆమె వెల్లడించారు. సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఉచితంగా ఏడాదికి 3 సిలెండర్లు, తల్లికి వందనం ద్విగ్విజయంగా పూర్తి అమలు చేశామన్నారు. గతంలో అమ్మఒడి పేరుతో ఇంటికి ఒక్కరికే ఇస్తే.. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి తల్లికి వందనం పథకం ద్వారా లబ్ది చేకూర్చామన్నారు. త్వరలోనే ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఆదుకునే కార్యక్రమంతో పాటు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నామన్నారు. ఒక క్లాస్‌కు ఒక టీచర్ అనే కాన్సెప్ట్‌తో విద్యాశాఖ మంత్రి లోకేష్ విద్యారంగంలో విన్నూత్న మార్పులు తెచ్చారన్నారు. సచివాలయ సిబ్బంది చొరవ తీసుకొని బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. గత ప్రభుత్వం గృహనిర్మాణ



రంగాన్ని అస్తవ్యస్తంగా మార్చి పేదల సొంతింటి కలలను అడియాశలు చేసిందన్నారు. అర్హులను గుర్తించి త్వరలోనే పేదలకు ఇళ్ల నిర్మాణాలు చేపడతామని, ప్రతి ఒక్కరికి కూడు, గుడ్డ, నీడ కల్పించడమే టీడీపీ లక్ష్యమన్నారు. పార్టీ కోసం కష్టపడ ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే దిశగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఇందుకూరుపేట అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, టిడిపి నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణారెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం, రాజారెడ్డి, చిల్లకూరు రాధారెడ్డి పాల్గొన్నారు.

## ప్రతినెలా ఒకటో తేదీన రాష్ట్రంలో పింఛన్ల పండుగ

(మొదటి పేజీ తరువాయి)

అపార అనుభవంతో అభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ.. ఎన్నికల హామీలను అమలుచేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

**పింఛన్ల పంపిణీలో సీఎం చరిత్ర సృష్టించారు : ఎంపీ వేమిరెడ్డి**

ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో 3.40 లక్షల పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.130



కోట్లు పెన్షన్‌దారులకు ప్రభుత్వం వెచ్చిస్తోందన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం పింఛన్లు పెంచి పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పింఛన్ల పంపిణీలో సీఎం చంద్రబాబు చరిత్ర సృష్టించారన్నారు. పేదలు, వికలాంగులు, వితంతువులు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నారని, వాళ్ళ ఆనందం చూస్తే చాలా సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతిఒక్కరికీ అందుతున్నాయని వివరించారు. మన ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. రాత్రి, పగలు తేడా లేకుండా మంత్రి నారాయణ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి మంత్రి మనకి ఉండటం నెల్లూరు ప్రజల అదృష్టంగా ఎంపీ కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాల అమలులో

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

తహశీల్దార్లు, ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడంలో అశ్రద్ధగా ఉంటే కఠిన చర్యలకు వెనకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. జిల్లాలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పనుల పురోగతి మెరుగుపడాల్సి ఉందన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో వివిధ దశలను పూర్తి చేసి ఇళ్లు పూర్తయ్యేలా ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను అదనపు ఆర్థిక సాయం అందిస్తుందని, ఇసుక అందుబాటులో వుందని, నిధులు మంజూరవుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఇళ్లను పూర్తిచేసుకునేలా ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాల్లో అశ్రద్ధగా ఉంటే ఊరుకోనని హెచ్చరించారు. అలాగే ఏపీవోలు ఉపాధి హామీ పని దినాలను పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు. హౌసింగ్‌లో ఉపాధి హామీని అనుసంధానిస్తూ.. 90 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. జిల్లాలో పాఠశాలలన్నీ ప్రారంభమయ్యాయని, ఇంకా ఒకటో తరగతిలో చేరాల్సిన విద్యార్థుల సంఖ్య తక్కువగా వుందన్నారు. మండల విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా, ఒకటో తరగతిలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అత్యంత నిరుపేదలకు మంజూరైన అంత్యోదయ కార్డులకు ఈకేవైసీని వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతినెలా ఒకటో తేదీన 95శాతానికి పైగా పింఛన్లు పూర్తిచేయాలని, ఎవరైనా పింఛన్ల పంపిణీలో అశ్రద్ధగా, నిర్లక్ష్యంగా ఉంటే వారిని సస్పెండ్ చేస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ కార్తీక్, హౌసింగ్, డ్వామా, డిఆర్‌డిఎ పీడీలు వేణుగోపాల్, గంగాభవాని, నాగరాజకుమారి, జడ్పీ డిప్యూటీ సీఈవో మోహన్‌రావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ విజయన్, సీపీవో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన వేమిరెడ్డి దంపతులు

### వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా బాధిత బాలికను ఆదుకుంటాం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాలెం గ్రామం కాకర్లదిబ్బలో చిత్రహింసలకు గురైన చెంచమ్మ అనే బాలికను వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని వేమిరెడ్డి దంపతులు పేర్కొన్నారు. నెల్లూరులోని అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చిన్నారిని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిలు పరామర్శించారు. చేయని నేరానికి చిన్నారి చెంచమ్మను దారుణంగా హింసించడం అమానుషమన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించి వైద్య ఖర్చులను తామే భరిస్తామన్నారు. చిన్నారి చెంచమ్మ కోలుకున్నాక స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలో చేర్పించి చిన్నారి బాగోగులు చూస్తామన్నారు. ఈ సందర్భంగా దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, ఇందుకూరు పేట టిడిపి మండల అధ్యక్షుడు ఏకోళ్ళు పవన్ కుమార్ రెడ్డి చిన్నారిని పరామర్శించారు.

వైద్యం, రాజకీయ రంగాల్లో..

# డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ సేవలు ప్రశంసనీయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** వైద్య వృత్తి తోపాటు రాజకీయ రంగంలో కూడా డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ సేవలు ప్రశంసనీయమని ఆయన జీవితం ఒక ఆదర్శప్రాయమని బుజ్జమ్మ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఫౌండర్ సీపీ గొలుసు రత్నం తెలిపారు. ఆయన జన్మదిన కార్యక్రమాన్ని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో మంగళవారం మండల కేంద్రం షాదీ మందీర్ నందు జయంతి వేడుకల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీపీ రాయ్ ఫస్ట్ ఎయిడ్ ప్రొవైడర్స్ అసోసియేషన్, గ్రామీణ వైద్యులు బుజ్జమ్మ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక ఫౌండర్ సీపీగొలుసు రత్నం సంయుక్త ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు, తల సేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహించగా స్వచ్ఛందంగా 153 మంది రక్తదానం చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకలతో పాటు గ్రామీణ వైద్యులందరూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్ సహకారంతో నిర్వహించినట్లు ఆర్గనైజేర్స్ తెలిపారు. గూడూరుకు చెందిన మెడిప్లస్ బ్లడ్ సెంటర్ రక్తదాతల నుంచి రక్త సేకరణ చేసింది. రక్తదానం చేసిన వారికి నిర్వాహకులు ప్రశంసలు అందజేస్తూ సర్టిఫికెట్లు తోపాటు గిఫ్ట్ పంపిణీ చేశారు. ముత్తుకూరు, గూడూరు, నరుకూరు, ఉదయగిరి, సంఘం, వెంకటగిరి ప్రాంతాలకు చెందిన గ్రామీణ వైద్యులు వెంకటేష్, శ్రీనివాసులు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, చిన్నయ్య, గౌస్ బాషా, సుమంతు సురేష్, సుబ్బారావు, శ్రీహరి, సాయి రోవణ్, రామరాజు, మల్లికార్జున్, హరినాథ్, ఆలీ హాజరై సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారందరికీ మేడం రామకృష్ణారావు దాతగా వ్యవహరించి భోజన సదుపాయం కల్పించారు. అనంతరం ఈ కార్యక్రమం గురించి ట్రస్ట్ వ్యవస్థాపకలు సీపీ గొలుసు రత్నం మాట్లాడారు. చంద్ర రాయ్ కాంగ్రెస్ పార్టీలో సభ్యుడిగా ఉండి ప్రజలకు సేవ చేస్తూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 14 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశాడని గుర్తు చేశారు. ఆయన పుట్టిన రోజును జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం సాంప్రదాయంగా ఉందని ట్రస్ట్ వ్యవస్థాపకులు తెలియజేశారు. జాదన్ పూర్ టీబీ హాస్పిటల్, చిత్తరంజన్ సేవా సదన్, ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్, కమలా నెహ్రూ హాస్పిటల్, విక్టోరియా ఇన్స్టిట్యూషన్, చిత్త రంజన్ క్యాన్సర్ హాస్పిటల్ లాంటివి అనేక వైద్య సంస్థలు నెలకొల్పినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. 1961 సంవత్సరంలో భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మై టీడీపీ యాప్‌పై టీడీపీ నాయకత్వానికి శిక్షణ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మై టీడీపీ యాప్‌పై వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల మండల కన్వీనర్లకు, క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జ్‌లకు, బూత్ కన్వీనర్లకు, గ్రామ కమిటీ నాయకులకు, రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన సి.కార్తీక్ శిక్షణ తరగతులను నిర్వహించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో స్క్రీన్‌పై ప్రొజెక్టర్ ద్వారా యాప్‌ను ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి, సంక్షేమ పథకాలు వివరాలు ఏ విధంగా నమోదు చేయాలి, ఇంటింటికి తిరిగినప్పుడు లబ్ధిదారుల ద్వారా ఏ విధంగా యాప్‌ను ఉపయోగించాలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లాలని అధినాయకత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారన్నారు. కూటమి నేతలందరూ ఇంటింటికి తిరిగి సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని ప్రజల లోనికి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కూటమి నేతలందరికీ సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వింజమూరు పట్టణంలో బుధవారం జరుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొంటారని, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8 మండలాల మండల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, ముఖ్యంగా గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ నియామకం



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులుగా శ్రీ పీవీఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల నెల్లూరు బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలో జరిగిన సంఘటన్ పర్వ్‌లో మాధవ్ నియామకం రాష్ట్రంలో పార్టీకి కొత్త ఉత్తేజాన్నిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ, పీవీఎన్ మాధవ్ నాయకత్వ లక్షణాలను, పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని కొనియాడారు. “ఒక సాధారణ బీజేపీ కార్యకర్త స్థాయి నుండి రాష్ట్ర అధ్యక్ష స్థానానికి ఎంపిక అయ్యే వరకు శ్రీ పీవీఎన్ మాధవ్ ప్రయాణం యువ తరానికి స్ఫూర్తిదాయకం. ఇది కఠిన శ్రమకు దక్కిన ఫలితం,” అని ప్రవీణ్ కుమార్ అన్నారు.”మాధవ్ విద్యారంగంలో అపార అనుభవం ఉన్నవారు. ఆయనకున్న రాజకీయ పరిజ్ఞానం, నిబద్ధత పార్టీ శ్రేణులకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని, ప్రజలకు మరింత చేరువవుతుందని విశ్వసిస్తున్నాను,” అని ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు. దూరదృష్టి, వ్యూహాత్మక ఆలోచనలతో పార్టీకి నూతన దిశ మాధవ్ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై లోతైన అవగాహన కలిగి ఉన్నారని, వాటి పరిష్కారానికి కృషి చేస్తారని ప్రవీణ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. “ఆయన దూరదృష్టి, వ్యూహాత్మక ఆలోచనలు రాష్ట్ర పార్టీని ముందుకు నడిపిస్తాయి. యువతకు, మహిళలకు ఆయన నాయకత్వం ఒక దిశానిర్దేశం చేస్తుంది,’ అని ఆయన అన్నారు. శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి గారి నుంచి బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నాయకత్వంలో, రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కొత్త అధ్యక్షుల ఎన్నిక జరిగిందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, భవిష్యత్తులో పార్టీని సొంతంగా రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చే దిశగా ఇది కీలక అడుగు కానుందని ఆయన అభిప్రాయపడ్డారు. 2029 లో బూత్ స్థాయి బలోపేతమే కీలకంగా ఆయన సమర్థ నాయకత్వంలో పార్టీ మరింత విస్తరిస్తుందని అన్నారు. సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటం, అందరినీ కలుపుకుని సమన్వయంతో పని చేస్తూ.. భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకువెళ్తారని ఆశాభావం వ్యక్తం చేశారు’ అవకాశవాదం, వారసత్వ రాజకీయాలు లేకుండా కార్యకర్తలు నిర్మించిన పార్టీ బీజేపీ అని గుర్తుచేస్తూ, ఎన్నో ఎన్నికల సవాళ్లను అధిగమించి ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన చరిత్ర బీజేపీదని, బూత్, మండల స్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులు వేస్తున్నారనీ పేర్కొన్నారు.

# కాకాణి కేసులో షరా మామూలే..

## ముగిసిన విచారణ.. జైలుకు తరలింపు

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నంపోర్టు సమీపంలో అక్రమంగా చెక్ పోస్ట్ పెట్టి పైకం వసూలు చేశారనే ఆరోపణలపై నమోదైన కేసులో నిందితుడైన మాజీ మంత్రి, వైసిపి నాయకులు కాకాని గోవర్ధన్‌రెడ్డి పోలీస్ కస్టడీ విచారణ మంగళవారం ముగిసింది. తదుపరి కోర్టు ఉత్తర్వులతో కాకాని గోవర్ధన్‌రెడ్డిని జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. తొలుత గోవర్ధన్ రెడ్డిని జిల్లా జైలు నుంచి, సమీపంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు ముత్తుకూరు పోలీసులు మంగళవారం తరలించారు. రెండవ రోజు విచారణలో భాగంగా అక్కడ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆరు ప్రశ్నలు వేసి కిష్టప్పపట్నం పోర్టు సీఐ రవి నాయక్, ముత్తుకూరు ఎస్సై విశ్వనాథరెడ్డి విచారణ చేశారు. కోర్టు గడువు ముగియటంతో కాకాని గోవర్ధన్ రెడ్డికి వైద్య పరీక్షలు నిర్వహించి నెల్లూరు రెండవ అదనపు మేస్టేట్ కోర్టులో పోలీసులు సాయంత్రం హాజరు పరిచారు. దీనిపై కాకాని గోవర్ధన్‌రెడ్డిని రిమాండ్ కు తరలించాలని రెండవ అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఎల్.శారదారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ఉత్తర్వులతో కాకాని గోవర్ధన్ రెడ్డిని జిల్లా జైలుకు పోలీసులు తరలించారు.

## స్టోన్ హౌస్ పేట నారాయణలో ఘనంగా డాక్టర్స్ డే



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్టోన్ హౌస్ పేట నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై డాక్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు దేశానికి అందిస్తున్న సేవలను, డాక్టర్స్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఏజీఎం రవివర్మ, ఆర్ఐ ఆదిశేషయ్యలు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు డాక్టర్ సిద్ధార్థ డాక్టర్ శ్వేత డాక్టర్ విశాల్ రాజ్ తదితర వైద్యులు విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ ప్రిన్సిపాల్ ప్రసాద్ ఏవో ప్రభాకర్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ నారాయణలో డాక్టర్స్ డే వేడుకలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని బాలాజీ నగర్ నారాయణ ఇంగ్లీష్ మీడియం ఒలంపియాడ్ స్కూల్ లో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై డాక్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది జులై 1న స్వర్గీయ పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవలకు గుర్తుగా డాక్టర్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు దేశానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని డాక్టర్స్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్, ఏజీఎం రవి వర్మ, ఆర్ఐ ఆదిశేషయ్యలు, ప్రిన్సిపాల్ వందన మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల వైద్యులు విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ ఏవో వేణు రెడ్డి, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగికి ఘన సన్మానం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని నంద వరం ఆదర్శ పాఠశాల నందు వాచ్‌మన్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన తుమ్మలూరి మస్తానయ్యను పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఆయన చేసిన ఉత్తమ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ చేస్తున్న పలువురు పోలీసు అధికారులకు మంగళవారం ఆత్మీయ ఘన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ ఎంవి సత్యనారాయణ రావు, ఏఎస్ఐ ఎస్‌కే మస్తాన్, ఎఎస్ఐజి అబ్రహం, ఏఆర్ఎస్ఐ జీవీ రమణయ్య, డబ్ల్యూఏఎస్ఐ ఏ.రాధా సింగ్, హెడ్ కానిస్టేబుల్ పి.హరిప్రసాద్, పిసి వి.శ్రీనివాసరావు, క్లాస్-4 పి.అంకమ్మ, హెూంగార్డ్ వి.మోహన్, హెూంగార్డ్ ఎస్‌డి రియాజ్ బాషలను వారు పోలీస్ డిపార్ట్మెంట్‌కి చేసిన సేవలు గురించి ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారిని కొనియాడారు. అనంతరం వారిని సతి సమేతంగా ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసు ఉద్యోగం ప్రతినిత్యం సవాలులతో కూడుకున్నది. సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖలో పని చేసి, ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం చాలా అదృష్టమని, వృత్తి బాధ్యతలలో పదవీ విరమణ అనేది సహజమని, మీరు ఇంత నిబద్ధతగా విధులు నిర్వర్తించడానికి వెనక మీ కుటుంబ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు. పదవీ విరమణ చెందిన మీరు ఎప్పటికీ మా కుటుంబ సభ్యులేనని ఏ సమస్య ఉన్నా, ఏ సహాయం కావాలన్నా తనను స్వయంగా సంప్రదించవచ్చని, తమకి సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. అదేవిధంగా మిగిలిన మీ జీవితాన్ని దైవ దర్శనాలకు, విహార యాత్రలకు కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపడానికి కేటాయిస్తూ, ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని తెలియజేస్తూ,పదవీ విరమణ పొందిన సిబ్బంది యొక్క కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దిపాటి ప్రసాద్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పోలీస్ శాఖలో వారి అనుభవాలను పంచుకుంటూ, భావద్వేగానికి లోనై పోలీస్ శాఖను విడిచి వెళుతున్నందుకు ఎంతో బాధగా ఉందని వారి యొక్క భావాన్ని వ్యక్తపరిచారు.పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపీఎస్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్. సౌజన్య, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, ఏవో చంద్రమౌళి, ఎస్‌బి-1 సీఐ, ఆర్ఐ వెల్ఫేర్, ఆర్ఐ హెచ్‌జి, డిటిసి సీఐ, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# శక్తి వంచన లేకుండా వైద్య సేవలు అందిస్తాను



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** శక్తి వంచన లేకుండా తన చివరి శ్వాస వరకు ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని విశ్రాంతి డిఎం అండ్ హెచ్‌ఓ మాశిలామణి వైద్యశాల వైద్యాధికారి కె.మాశిలామణి పేర్కొన్నారు మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా స్థానిక వైద్యశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బెంగాల్ రాష్ట్రంలోని డాక్టర్ బీసీ రాయ్ అనే వైద్యుని జన్మ దినోత్సవాన్ని ప్రపంచ వైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. తను పుట్టి పెరిగింది చిత్తూరు జిల్లా ఓ గ్రామీణ ప్రాంతంలో పేదరికమైన కుటుంబంలో జన్మించానని తల్లి దండ్రుల యొక్క ప్రోత్సాహంతో ఈ వైద్య వృత్తిని అతి కష్టం మీద చేయగలిగానని అదే స్ఫూర్తితో పేదలకు సేవ చేస్తున్నానని తెలిపారు. వింజమూరు పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు ముఖ్యంగా చిన్నపిల్లలకు సేవలు చేసేందుకు ఎప్పుడు కూడా అలసట విరామం కోరుకోలేదని వారి సేవల కోసమే పని చేశానన్నారు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించే సమయంలో కూడా ఎంతో ప్రేమపూర్వకంగా ఆదరించి వైద్య సేవలు అందించానన్నారు. జిల్లా ఉన్నతాధికారిగా వెళ్ళినప్పుడు కూడా అనేక వైద్యశాలలో రోగులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేశానని తెలిపారు. అదేవిధంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లను వేల సంఖ్యలో చేశానని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అవార్డులను అందించిన అవన్నీ కూడా తల్లిదండ్రులకి అంకితం చేశానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జూపల్లి వెంకటేశ్వరరావు, పి.కొండారెడ్డిలు మాట్లాడుతూ.. వైద్యులు దేవునితో సమానం అని అందుకే వైద్యో నారాయణ అని పెద్దలన్నారు. చిన్నపిల్లల వైద్యునిగా గొప్ప చదువు చదివి సుమారు 40 సంవత్సరాల క్రితం గ్రామీణ ప్రాంతమైన దుత్తలూరుకు విచ్చేసి వైద్య సేవలు అందించిన ఆయన వృత్తికి వన్నెతెచ్చారన్నారు. పేదలు ప్రైవేటు వైద్యశాలకు వెళ్లే పరిస్థితి లేనప్పుడు ప్రభుత్వ వైద్యునిగా వైద్యశాలను కనిపెట్టుకొని రోగులకు కార్పొరేట్ వైద్యం అందించారన్నారు. గతంలో వ్యాచి నిర్ధారణ కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్లి వ్యాచి నిర్ధారణ చేసుకుంటున్న పరిస్థితులలో మా శిలామణి రోగి నాడిని బట్టి వ్యాధిని నిర్ధారణ చేసేవారన్నారు. పేదల పట్ల ప్రేమ ఆదరణ చూపుతూ 24గంటలు అందుబాటులో ఉంటూ చక్కని వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. ప్రజల అభిమానాన్ని చూరకుంటున్నారన్నారు. సమాజంలో వైద్యులు అంటే ఒక నమ్మకం ప్రాణాలు పోసే దేవునిగా భావిస్తారన్నారు. వైద్య సేవలకు అంకితమై నిరంతరం పేదల పట్ల సేవ చేయాలనే తపన కలిగిన ఏకైక వైద్యుడు మా శిలామణి అని అన్నారు. చేస్తూ పేదలను ఆదుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్ వైద్యశాల సీఈవో నిర్మల మాశిలమని, నాయకులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి, వైద్యశాల సిబ్బంది హెప్సీబా శాలిని, కీర్తన, ప్రేమలీల, దీన, శాంతి, సుజీత్, మల్లికార్జున, జయరాజ్, వెల్సన్ విజయ్, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం




**కావలి, మేజర్‌న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, పశ్చిమబెంగాల్ రెండవ ముఖ్యమంత్రి, ప్రజా వైద్యుడు డాక్టర్ బీసీ రాయ్ జన్మదినం అయినా జులై 1వ తేదీని జాతీయ డాక్టర్స్ డేగా జరుపుకుంటామని ప్రముఖ వైద్యులు, కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం కావలి రెడ్‌క్రాస్ రక్తకేంద్రంలో డాక్టర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈరోజు సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ.. ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణంలో వైద్యుల పాత్ర ప్రముఖమైనదని అన్నారు. డాక్టర్ బీసీ రాయ్, డాక్టర్ కోట్నిస్, డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి లాంటి వైద్యులు పేద ప్రజలకు మంచి వైద్యం అందించేందుకు కృషి చేసారని అన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ.. కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈరోజు కార్యక్రమంలో రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారులుగా స్వచ్చంద సేవలు అందిస్తున్న డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు, డాక్టర్ టి.రమ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్ రెడ్డి, రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన్ రావు, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, గొట్టిపాటి మనోరమ, జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి, జీవితసభ్యులు పి.సాయికుమార్, కె.సాయిపవన్ రెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై పలు ప్రాంతాల్లో తనిఖీలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 17/3 ఆకుతోట సచివాలయం, 42వ వార్డు మన్సూర్ నగర్ ప్రాంతాలలో పర్యటించారు. ఇంటింటి చెత్త సేకరణ వాహనాల నిర్వహణను తనిఖీ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న పాయింట్లను గుర్తించి వాటిని శుభ్రం చేసి ఆయా బ్లాక్‌స్పాట్‌లను తొలగించారు. డివిజన్ల పరిధిలోని డ్రైన్ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను పర్యవేక్షించారు.

**కారుణ్య నియామకంలో..**

## పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా విధుల కేటాయింపు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తూ మరణించిన పందల సుబ్బరత్నమ్మ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే దిశగా కారుణ్య నియామకం ద్వారా ఆమె కుమారుడు పందల ఆనంద్ బాబుకు పబ్లిక్ హెల్త్ వర్కర్ గా విధులను కేటాయిస్తూ కమిషనర్ వై.ఓ నందన్ ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేషన్ కార్యాలయం కమిషనర్ ఛాంబర్‌లో మంగళవారం కారుణ్య నియామకం పత్రాలను పందల ఆనంద్ బాబు కమిషనర్ నుంచి అందుకున్నారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శిస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ సూపరింటెండెంట్ సులోచన పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణ మాసోత్సవం ర్యాలీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డి.జనార్ధన్ ఆధ్వర్యంలో డెంగు నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జనార్దన్ మాట్లాడుతూ.. జూలై 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు డెంగ్యూ నివారణ మాసోత్సవాలు జరుగుతాయని తెలిపారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు కూడా ప్రతి గ్రామంలో చేస్తూన దోమల నివారణ సంబంధించి సలహాలు సూచనలు, పరిసరాల పరిశుభ్రత గురించి చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్, డాక్టర్ శ్రావణి, సిహెచ్‌ఓ సొరకాయల శెట్టి, రవి స్టాఫ్ నర్స్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ..




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహమ్మదాపురంలో డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహమ్మదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ కె.స్రవంతి మాట్లాడుతూ.. డెంగ్యూ నివారణ మాసోత్సవంలో భాగంగా జులై ఒకటి నుంచి 31వ తేదీ వరకు డెంగ్యూ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. సమర్థవంతమైన సమాజ భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నివారించవచ్చన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టుటకు ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ ఇంటి ఆవరణంలో వారంరోజుల పైన నిల్వ వున్న నీటిని గుర్తించి తొలగించాలన్నారు. వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకున్నట్లయితే దోమల బెడద ఉండదని సూచించారు. ఇంటి ముందు మురుగు కాలువలలో చెత్తాచెదారం వేయకూడదని, మురుగు నీరు ఎప్పుడు సక్రమంగా పారేవిధంగా చూసుకోవాలన్నారు. మురుగు నీరులో వారానికి ఒకసారి కిరోసిన్ గాని లేదా ఆయిల్ బాల్స్ వేయడం వల్ల లార్వాను నివారించవచ్చని సూచించారు. ఇంటి పరిసరాలలో పాడైనతొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరి టెంకలు మొదలగు వాటిలో వర్షపు నీరు నిల్వ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.శ్రీనివాసులు, యశోద, ఆరోగ్య సహాయకురాలు యు.పెంచలమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వడ్డెర్ల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాలి

## ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్రకన్వినర్ గుంజి దయాకర్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్నా.. పాలకులు మారుతున్నా.. అన్నిరంగాల్లోనూ వెనుకబాటుతనంతో ఎదుగూ బొదుగూ లేని బ్రతుకులతో జీవనం సాగిస్తున్న వడ్డెర్ల భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్రకన్వినర్ గుంజి దయాకర్ కోరారు. మంగళ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కష్టజీవులైన వడ్డెర్లపై చూపుతున్న వివక్ష, శ్రమదోపిడీ, కక్షసాధింపులు, దాడులు, అదేవిధంగా మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు. అఘాయిత్యాలు, లైంగిక వేదింపులు, దాడులు నిరంతరం జరుగుతూనే ఉన్నాయని, ఇలాంటి దురదృష్టకర ఘటనలు మరలా పునరావృతం కాకుండా అరికట్టేందుకు ప్రత్యేక రక్షణ చట్టాలు ఏర్పాటు చేయడంతోపాటు పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెర వృత్తిదారుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు ప్రత్యేకంగా స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, వారి జీవన స్థితిగతులు మెరుగుపరచేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలని. వృత్తి రీత్యా మరణించిన వారి కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యావంతులైన యువతీ యువకులకు నిరుద్యోగబృతి ఇవ్వాలని, ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వమే ప్రోత్సాహం అందించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో దామాషా ప్రకారం వడ్డెర నిరుద్యోగులకు కేటాయించి చక్కటి ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కంకర క్వారీలు, గ్రావెల్ గుట్టలు, ఇసుక, మైనింగ్ గనులపై వడ్డెర్లకు 'వాక్కులు కల్పిస్తామంటూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాలవెంకటేశ్వర్లు, మల్లి, నాగార్జున, గుంజి ఖాసీం, బత్తుల రత్నయ్య, చేతివృత్తుల సమన్వయ కమిటీ జిల్లా కన్వినర్ కటికాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వీఎస్‌యూలో రక్తదాన శిబిరం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), నోవా బ్లడ్ బ్యాంక్ సంయుక్తంగా నిర్వహించిన ఈ శిబిరాన్ని ప్రముఖ కార్డియాలజిస్ట్ నిపుణులు డాక్టర్ సీఎస్ శ్రీనివాసరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'వైద్యుల సేవలను గుర్తిస్తూ విశ్వవిద్యాలయం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయం. రక్తదానం ఒక గొప్ప మానవతా సేవ. యువత దీన్ని జీవితంలో కనీసం ఒక్కసారైనా చేయాలి' అని అన్నారు. కరోనా అనంతర కాలంలో ఆరోగ్యంపై వచ్చిన అవగాహనను విద్యార్థులకు వివరించారు. రక్తదానంలో పాల్గొన్న విద్యార్థులను సర్టిఫికెట్లతో గౌరవించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత మాట్లాడుతూ.. 'రక్తదానం ఒక ప్రాణదాయక పుణ్య కార్యం. వైద్యులు చేస్తున్న సేవల పట్ల కృతజ్ఞతగా ఈ శిబిరం ఎంతో మానవతా విలువలతో కూడినది' అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో వీఎస్‌యు, ఆదిత్య, రావూఎస్, కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలల నుంచి సుమారు 80 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ విజయ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బీవీ సుబ్బారెడ్డి, పీఆర్ఓ మణికంఠ, డాక్టర్ సుజాత, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ శంకర్, ఎన్ఎస్ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నోవా బ్లడ్ బ్యాంక్ అధినేత మోపూరు భాస్కర్ నాయుడుకి విశేష కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేర నియంత్రణపై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు అవగాహన



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ జీ.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వాములు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు, బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేశారు. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.



# నారాయణలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కాకినాడ నారాయణ ఇంగ్లీష్ మీడియం ఒలంపియాడ్ స్కూల్‌లో అంతర్జాతీయ డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరై డాక్టర్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఏడాది జులై 1న స్వర్గీయ పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన సేవలకు గుర్తుగా డాక్టర్స్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. వైద్యులు దేశానికి అందిస్తున్న సేవలు ఆదర్శనీయమని డాక్టర్స్ డే యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు వైద్యుల వేషధారణలో అలరించారు. అనంతరం స్థానిక వైద్యులు విద్యార్థులకు పలు ఆరోగ్య పరీక్షలు చేసి సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను కలిసిన చల్లా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం జిల్లా తెలుగుదేశం కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన లోకేష్‌తో మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయినందువల్ల పరిపాలన పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. అలాగే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదట్లో కార్యకర్తలు చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని కార్యకర్తలు ఇబ్బంది పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన త్వరలో సమస్యను పరిష్కరిస్తానని రాష్ట్రవ్యాప్త సమస్య కనుక త్వరలోనే పరిష్కరించి కార్యకర్తలకు న్యాయం చేస్తానని తెలిపారని చల్లా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వింజమూరు పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ఉన్నారు.

# వ్యవసాయాధికారిని కలిసిన గవ్వల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ వ్యవసాయ దినోత్సవ సందర్భంగా వింజమూరు మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వాసును వింజమూరు మండల జనసేన పార్టీ నాయకులు గవ్వల వెంకీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చాలు ఆ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఆ పూలమాలతో ఘనంగా సత్కరించారు. మండలంలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి వ్యవసాయ సేవలు అందించాలని ఆయనను కోరారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ పరికరాలు రాయితీ ఎరువులు తదితరాలు సకాలంలో అందించి రైతులకు మేలైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనోహర్ ప్రసన్న తదితరులు ఉన్నారు.

# రంగా విగ్రహ ఆవిష్కరణకు తరలి రండి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి కాపుల చిరకాలకోరికస్వర్గీయ వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం 4గంటలకు నిర్వహించడం జరుగుతుందని రంగా విగ్రహ ఆవిష్కరణ కమిటి కన్వీనర్ దేవరకొండ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డులో రైతు బజార్ సెంటర్‌లో కమిటీ సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విగ్రహం ఆవిష్కరించేందుకు రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మల రామానాయుడు, కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి, వంగవీటి మోహన రంగా తనయుడు, విజయవాడ మాజీ శాసన సభ్యులు, వంగవీటి రాధా కృష్ణ, అతిరధ, మహారదులైన నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం తరువాత రాత్రికి అందరికి భోజనవసతి కల్పించామని, ఈ కార్యక్రమానికి రంగా అభిమానులు, కావలి పట్టణం, చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పసుపులేటి బాబురావు, ఆలా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తీర్చాలని వినతి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని షబ్బీర్ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంగళవారం కాలనీ వాసులు డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాకు విన్నవించారు. గత కొన్నిరోజులుగా కొళాయిల ద్వారా తాగునీరు సరఫరా రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కాలనీలో ఉన్న ఓవర్హెడ్ ట్యాంకు నుంచి అరకొరగా నీటి సరఫరా జరుగుతుండడంతో నీటి కష్టాలు ఎదుర్కొంటున్నామన్నారు. చివరికి వాడుకునేందుకు సైతం నీటిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విన్నవించారు. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతాని హామీ ఇచ్చారు.

# రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం రెండుకళ్ళు : మంత్రి ఆనం

- పేదరికనిర్మూలన లక్ష్యం
- హామీలను అమలుచేస్తున్న కూటమిసర్కార్
- నేటినుండి సుపరిపాలనలో తొలిఅడుగు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్నివర్గాల సంక్షేమం తమ కూటమి ప్రభుత్వలక్ష్యమని, పరిశ్రమల ఏర్పాటుకు పెద్దప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి ఇంటా ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలన్నది ఆశయమని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమాంతరంగా సాధిస్తామని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకదృష్టితో కృషిచేస్తున్నారని రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరులోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వివిద శాఖల జిల్లా, డివిజన్,మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. తదనంతరం తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ నారంపేటతోపాటు రాష్ట్రంలోని 11 ఎంఎస్ఎంయి పార్కుకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారని. నారంపేట పరిశ్రమలకు ఎంతో అనుకూలంగా ఉందని, త్వరలోనే పరిశ్రమల ఏర్పాటుకు కృషిచేస్తున్నామని ఆనం పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అనేకం అమలుచేశామని, మిగతావాటిని కూడా అమలుకు ప్రణాళికలు సిద్ధంచేశామని,అమరావతి రాజధానిని ప్రపంయంలోకెల్లా సుందరంగా తీర్చిదిద్దనున్నామని, ఈ రాజధానికి ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా 29వేలమంది రైతులు 34వేల ఎకరాల భూమిని ఉచితంగా ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. యువతకు తానుమాట ఇచ్చిన ప్రకారం 20లక్షల ఉద్యోగావకాశాలు కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈనియోజకవర్గంలోని సోమశిల ప్రాజెక్టు ఉన్నా అందరికీ సాగునీరందడం లేదని, ప్రత్యేక దృష్టి సారించి అందరికీ సాగునీరందిస్తామని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరివ్వాలన్నదే సంకల్పమని ఆయన పేర్కొన్నారు. ఆత్మకూరు అభివృద్ధికి అన్నివిదాలా కృషిచేస్తున్నామని మంత్రి రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. యునివర్శిటి ఇంజనీరింగ్‌కాలేజి ఏర్పాటు చేస్తామన్నారు. ఇచ్చిన మాటప్రకారం పెన్షన్లను పెంచి 4వేలు, ఐదువేలు, 10వేల రూపాయలవంతున లబ్దిదారుల ఇళ్ళవద్దనే ఠంఛన్గఆ 1వతేదీ ఇస్తున్నామని, దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో 20718కోట్ల రూపాయలను 64లక్షలమందికి పెన్షన్లు అందిస్తున్నామని, పేదలపట్ల ప్రేమ, అభిమానం ఉన్నందున 200రూపాయల పెన్షన్‌ను 2వేలకు, 3వేల పెన్షన్‌ను నాలుగువేలకు పెంచి అందజేస్తున్నామన్నారు. జిల్లాలో 132కోట్లు, ఆత్మకూరు నియోజకవర్గంలో 16కోట్లు, ఆత్మకూరు మండలం 1.47కోట్ల రూపాయల పెన్షన్ నెలానెలా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సూపర్‌సిక్స్ హామీలన్నింటిని అమలుచేస్తున్నామని, తల్లికివందనం పథకం అమలుచేశామని, దాదాపు10వేలకోట్ల రూపాయలు ఇచ్చామని, ఉచితంగా 3గ్యాస్‌సిలిండర్లు ఇచ్చామని, అన్నదాతసుఖీభవ పథకంద్వారా రైతులకు ఈనెలలో నగదు ఇవ్వనున్నామని, ఆగస్టు15నుండి మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పించనున్నామని, నేత, గీత, వడ్డెర, నాయిబ్రాహ్మణ కార్మికులకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకున్నామని, పేదరిక నిర్మూలనకు సంక్షేమపథకాలు అమలుచేస్తూనే వినూత్నంగా మార్గదర్శకులు, బంగారుకుటుంబాలు అనే ప్రభుత్వ, ప్రవేటు భాగస్వామ్య కార్యక్రమం రూపొందించామని, తద్వారా ఇప్పటికే 35లక్షలమంది పేదలను బంగారుకుటుంబంలుగా ఎంపికచేశామని, వారిని ఆదుకునేందుకు 10లక్షలమంది స్థితిమంతులుగా ఉన్న వారిని మార్గదర్శకులుగా ఎంపికచేస్తున్నామని, వారిద్వారా ఆయా కుటుంబాలను అభివృద్ధి చేస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఈనెల2వతేదీనుండి నెలరోజులపాటి సుస్తిరపాలనలొతొలిఅడుగు కార్యక్రమం నిర్వహించనున్నామని, అన్ని బూత్‌లు,క్లస్టర్లు, యూనిట్లు, గ్రామ,మండల కమిటీలు, అనుబంధసంఘాలకు చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రతినిధులు ఇంటింటికెళ్ళి కరపత్రాలను అందజేయడంతోపాటు వారికి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి వివరిస్తామని ఆనం పేర్కొన్నారు. ప్రతిగడపవద్ద కనీసం 10నిముషాలు సమయం కేటాయించి వివరాలు తెలుపుతామని, ప్రతిపక్షాల కువిమర్శలను త్రిప్పికొడతామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని, వివిద శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్ సి.గంగాప్రసాద్, వివిద శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి , మండల టిడిపి అధ్యక్షుడు సుంకరపెంచలచౌదరి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి సీనియర్‌నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, గంధళ్ళ వేణు, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, షేక్ మహబూబ్‌బాషా, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్యయాదవ్, దగ్గుమాటి శివకోటారెడ్డి, మొలబంటి రాజశేఖర్,టిడిపి నాయకులు మద్దినేని నారాయణ, కొర్రపాటి మంజులానాయుడు, తెలుగుదేశం వివిద స్థాయి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, దోర్నాదుల సురేష్‌బాబు, పూనుగుంట ధనుంజయ, షేక్ జిలానిబాషా, పొన్నూరు హజరత్తయ్య, జి.నాగభూషణమ్మ, రేష్మా, మంగమ్మ, తోట సుబ్బారావు, తోడేటి వెంకటయ్య, గోరేషబ్బీర్, కొప్పోలు చిన్నపురెడ్డి, తూమాటి తిరుపతినాయుడు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, వివిద శాఖలకు చెందిన పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు



**కొండాపురం, మేజర్‌న్యూస్ :** బీజేపీ జండా బుజాన మోసే ప్రతి ఒక్కరికీ భారతీయ జనతా పార్టీలో గౌరవ స్థానం దక్కుతుందని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకునిగా ప్రస్థానం మొదలు పెట్టి, పార్టీలో కార్యకర్త స్థానం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎమ్మెల్సీగా ఎన్నుకోబడి, అక్కడ నుండి భారతీయ జనతా పార్టీని రాష్ట్రంలో నడిపించే రథసారథి స్థాయి వరకు ఎదిగిన అతని కృషి, శ్రమ, పట్టుదల ఈరోజు ఉన్నత స్థానంలో నిలబెట్ట డమే కాకుండా రాష్ట్ర ప్రజలను నడిపించే బాధ్యతను మరింత పెంచటం జరిగింది. ఒక విద్యార్థి పరిషత్ నాయకుడిగా ఎంతోమందిని నాయకులుగా తయారుచేసిన పీవీఎన్ మాధవ్ నేడు బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథిగా ప్రమాణస్వీకారోత్సవంలో వారిని ఉదయగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఉదయగిరి నియోజకవర్గం కన్వీనర్ కదిరి వెంకట రంగారావు బీజేపీ రాష్ట్ర యువమోర్చా ఉపాధ్యక్షులు ఓరుగంటి మాధవరావు కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మాలేపాటి మల్లికార్జున నాయుడు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిచల్లా చిన్న మాల కొండయ్య, బీజేపీ సీనియర్ నాయకులు మేకపాటి మాల్యాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## క్రమంతప్పకుండా పించన్ అందిస్తున్న కూటమి ప్రభుత్వం : తుమ్మల



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి నెలమొదటి రోజునే వృద్ధులు, వికలాంగులు, కళాకారులు, వితంతువులు, దీర్ఘకాలవ్యాధిగ్రస్థులు తదితరులందరికీ వారి ఇళ్ళ వద్దకే సచివాలయ సిబ్బంది వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేస్తుందని, తమ కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి, పెన్షనర్లపట్ల ఉన్న అభిమానం, ఆదరణకు నిలువెత్తు సాక్ష్యమని, 1వతేదీ సెలవుదినమైతే ముందురోజే పంపిణీ చేస్తున్నామని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు, మున్సిపాలిటీ మాజీ వైస్‌చైర్మెన్ తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రాతకాలంనుండే ఆయన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బందితోపాటు ఆయన ఇంటింటికెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో 200రూపాయల పెన్షన్‌ను 2వేలరూపాయలకు పెంచారని, గత ప్రభుత్వం ఐదేళ్ళపాటు 250వంతున 3వేల రూపాయలకు పెంచగా చంద్రబాబునాయుడు పదవిచేపట్టగానే నాలుగువేలకు పెంచడంతోపాటు మూడునెలల అరియర్స్‌ను కూడా కలిపి ఇళ్ళవద్దనే పంపిణీ చేయించారని పేర్కొన్నారు. నెల మొదటి రోజు సెలవుదినమైతే ముందురోజే పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. అన్నివర్గాల సంక్షేమం, అన్నిప్రాంతాల అభివృద్ధితో పాటు అందరికీ ప్రతినెలా 1వ తేదీ నాడే పెన్షన్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నిర్ణయానుసారం, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో తామంతా పెన్షనర్ల ఇళ్ళవద్ద పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నామని చంద్రారెడ్డి పేర్కొన్నారు. కాగా ఆత్మకూరు మండలంలోని అన్నిగ్రామాల్లో, మున్సిపల్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, నాయకులు పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. 4వవార్డులో టిడిపి నాయకులు కాపా వెంకటసుబ్బయ్య, దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ, అశ్వనీపురంలో ఖాజావలి, అన్నిచోట్ల టిడిపి నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి వనరుల మరమ్మత్తులకు నిధుల మంజూరు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి జలవనరుల శాఖ సబ్ డివిజన్ పరిధిలో సాగునీటి వనరుల మరమ్మత్తులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ప్రభత్వం నుంచి నిధులు మంజూరు చేయించినట్లు జలవనరుల శాఖ డీఈ చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిధిలోని పొన్నెబోయిన చెంచురామయ్య గండిపాళెం జలాశయం పరిధిలో 14 పనులకు రూ.79లక్షలు, ఉదయగిరి మండలంలోని తిరుమలాపురం రూ.3.15లక్షలు, పుల్లాయపల్లి రూ.3.25లక్షలు, లింగంనేనిపల్లి రూ.3.20లక్షలు, దాసరిపల్లి రూ.3.20లక్షలు, బండగానిపల్లి రూ.3.10లక్షలు, సీతారామపురం మండలంలో స్వామి చెరువు రూ.3.30లక్షలు, ఊర చెరువు రూ.3.20లక్షలు, మర్రిపూట్ల రిజర్వాయర్ రూ.3.10లక్షలు, మారంరెడ్డిపల్లి చెరువు రూ.3.30లక్షలు, పబ్బులేటిపల్లి రూ.3.20లక్షల చొప్పున 24 పనులకు రూ.1.11కోట్లు నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ఆయా చెరువులు, జలాశయం పరిధిలోని కాలువల్లో పూడికతీత, జంగిల్ క్లియరెన్స్, ఇతరత్రా పనులు సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గండిపాళెం జలాశయ చైర్మన్ అడుసుమల్లి వెంకట సుబ్బయ్య, ఏఈ సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సర్పంచులకు డివిజినల్ స్థాయిలో శిక్షణ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక స్వపరిపాలనలో మహిళా సాధికారిత గ్రామీణాభివృద్ధి దిశగా మార్పుపై నెల్లూరు డివిజన్ నందు గల మహిళా సర్పంచులకు డివిజినల్ స్థాయిలో శిక్షణా కార్యక్రమం నేటి నుండి జులై 4వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు జరుగుతుందని నెల్లూరు రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ తెలియజేశారు. అలాగే నెల్లూరు రూరల్, వెంకటాచలం, ముత్తుకూరు, రాపూరు, పొదలకూరు, ఇందుకూరుపేట, తోటపల్లిగూడూరు, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, కొడవలూరు మండలాలకు చెందిన మహిళా సర్పంచ్‌లు అందరూ పై శిక్షణా కార్యక్రమం నందు పాల్గొనాలని తెలియజేశారు.

# పచ్చదనాన్ని సంరక్షించుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం..

- నర్సరీ మొక్కల పెంపకం పనులు వేగవంతం చేయాలి
- రానున్నసీజన్ నాటికి నూరుశాతం మొక్కలు సిద్ధం కావాలి
- జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** జిల్లా అటవీశాఖ టెరిటోరియల్ డివిజన్ ఆధీనంలో ఉన్న రిజర్వు ప్రాంతాల తోపాటు ప్రభుత్వ, ప్రభుత్వ తర సంస్థలు ఊరూ.. వాడా.. ఇంటా.. బయటా ఊపిరిపోసుకుంటున్న పచ్చదనాన్ని సంరక్షించుకుందాం.. పర్యావరణాన్ని కాపాడుకుందాం అన్న నినాదం అటవీ ఉద్యోగులందరికీ ఆచరణీయం కావాలని జిల్లా అటవీ అధికారి కదిరి మహబూబ్ బాషా పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరు రేంజ్ పరిధి లోని నగరవనంలో నర్సరీ మొక్కల పెంపకం పనులను పరిశీలించిన డీఎఫ్ఓ మహబూబ్ బాషా పలు అంశాలపై అధికారులకు దిశ, నిర్దేశాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్నవర్షాకాల సీజన్ నాటికి నూరుశాతం మొక్కలు సిద్ధం కావాలంటే, ఇప్పటి నుంచే నర్సరీ మొక్కల పెంపకం పనులు వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అడవుల సంరక్షణతోనే మానవమనుగడతోపాటు సంపూర్ణ ఆరోగ్యం పొంద వచ్చన్నారు. ప్రతి ఒక్కరూ వనసంరక్షణే.. మానవ సంరక్షణ నినాదాన్ని పాటించే విధంగా క్షేత్రస్థాయి కళాజాత కార్యక్రమాల -ద్వారా సమాజంలోని ప్రజలందరిలోనూ చైతన్యం తీసుకురావాలన్నదే అటవీశాఖ లక్ష్యమన్నారు. రాపూరు మండలంలోని మద్దెలమడుగు సెంటర్ నుంచి సైదాపురం, క్రిష్ణపట్నం పోర్టు, మైపాడు, వెంకటాచలం మండలంలోని కసుమూరు బీట్ వరకు 24.350 హెక్టార్ల విస్తీర్ణంలో ఉందన్నారు. నెల్లూరు- పొదలకూరు మార్గంలోని ఆమంచర్ల బీట్ పరిధిలో 50హెక్టార్ల విస్తీర్ణంలో రూ.3.50కోట్ల వ్యయంతో అధునాతనంగా రూపుదిద్దుకున్న నగరవనం (మోడల్ పార్క్) సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటూ కట్టిపడేసే రీతిలో చిల్డ్రన్స్ పార్క్, వాకింగ్ ట్రాక్, ట్రెక్కింగ్ పాత్, వ్యూపాయింట్. యోగాసెంటర్, క్యాపీరియా, మారేడు వనాలు, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్స్ వంటి మౌళిక వసతులతో లభించే ఆహ్లాదకర వాతావరణం మధ్య హాయిగా ఉపశమనం పొందేందుకు సుదూర ప్రాంతాల నుంచి సందర్శకులు వస్తున్నారని. మోడల్ పార్క్ నిర్వాహణ ఖర్చుల నిమిత్తం పెద్దలకు కేవలం రూ 20, పిల్లలకు రూ10 స్వల్ప టికెట్లు నిర్ణయించామన్నారు. గత ఏడాది జూన్ నుంచి ఈ ఏడాది ఏప్రిల్ నాటికి నిర్వాహణ పరంగా రూ.20లక్షల రెవెన్యూ వచ్చినట్లు తెలిపారు. ఇదే క్రమంలో నెల్లూరు రేంజ్ పరిధిలో ఉన్న నగరవనం, సైదాపురం నర్సరీల నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ 2.66 లక్షల మొక్కల పెంపకం ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. దీంతో 1.5 మీటర్ల ఎత్తుతో మొక్కల పెంపకం ప్రక్రియను వేగవంతం చేస్తున్న అధికారులు ఈ ఏడాది అక్టోబరు నెలాఖరులో ప్రారంభమయ్యే వర్షాకాల సీజన్ నాటికి 200 ప్లాంటేషన్లలో నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేసేందుకు ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట స్థానిక రేంజ్ ఆఫీసర్ సోమవరపు మాల్యాద్రి, సిబ్బంది ఉన్నారు.

# కార్మికుల జీతాలు పెంచాలని సీఐటీయు ధర్నా



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయు నెల్లూరు నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులు నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు ఇంజనీరింగ్ విభాగం అధ్యక్ష,కార్యదర్శులు ముని మోహన్ బాబు, శ్రీనివాసులు మాట్లాడుతూ.. నెల్లూరు నగరపాలక సంస్థలో మంచినీటి సరఫరా, వీధిలైట్లు డ్రైనేజీ తదితర సౌకర్యాల కల్పనలో కీలక పాత్ర వహిస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికులు అత్యంత తక్కువ జీతాలు తీసుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన వేతన సవరణ కమిషన్ కనీస వేతనం 26వేల రూపాయలకు తక్కువ లేకుండా ఉండాలని నిర్ణయిస్తే నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతం కేవలం 13వేల రూపాయలు మాత్రమే ఉండడం బాధాకరమని అన్నారు. నైపుణ్యం గల పనులు చేస్తున్న ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతాలు మిగతా వారి కన్నా ఎక్కువ ఉండాల్సింది పోయి అతి తక్కువ తీసుకుంటున్నారని అన్నారు. చాలీచాలని జీతాలు తీసుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీరి పట్ల ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం సరైన చర్య కాదని అన్నారు. దీనికి తోడు ప్రభుత్వం నుండి వర్తించే సంక్షేమ పథకాలన్నీ కూటమి ప్రభుత్వం నిలుపుదల చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. సచివాలయం పరిధిలోని ఆన్లైన్లో వీరందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా నమోదు చేస్తున్నారని ఫలితంగా వీరికి ఏ సంక్షేమ పథకాలు వర్తించకుండా నిలుపుదల చేశారని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఇంజనీరింగ్ విభాగం కార్మికుల జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పోరాటం ఉధృతం చేస్తామని నిరవధిక సమ్మెకు సైతం వెనకాడబోమని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే.పెంచల నరసయ్య, సీఐటీయు నెల్లూరు నగర నాయకులు పి.సూర్యనారాయణ, ఇంజనీరింగ్ విభాగం యూనియన్ నాయకులు శివ, బాబ్జి, ప్రసాద్, శ్రీనివాసులు, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులకు సన్మానం




**కొండాపురం, మేజర్‌న్యూస్ :** ఐదు సంవత్సరాల నుంచి గుడవల్లూరు సచివాలయం స్టాఫ్ మందల సంపూర్ణ ఏఎన్ఎం పరిమి సుప్రజ ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎర్రజర్ల వెంకట లక్ష్మి కుమారి వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ ఉనిమాదల నవీన్ కుమార్ అగ్రికల్చర్ అసిస్టెంట్, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా సర్వీస్ చేసినందుకుగాను పూసల సంఘం వారు చిరు సత్కారంతో వారిని సన్మానించడం చేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి రాము, నెల్లూరు జిల్లా పూసల సంఘం కన్వీనర్ పొదిలి లక్ష్మన్న, నెల్లూరు జిల్లా పూసల సంఘం యూత్ అధ్యక్షులు మునగల సుధాకర్, మండలం పూసల సంఘం అధ్యక్షులు మునగాల ఇజ్రాయిల్, కొండాపురం మండలం పూసల సంఘం యూత్ అధ్యక్షులు, పెద్దలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# బొబ్బేపల్లి పుట్టినరోజు.. దుప్పట్లు పంపిణీ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** బ్రహ్మదేవి తెలుగుదేశం పార్టీ బీసీ సీనియర్ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య తన పుట్టినరోజు సందర్భంగా ఆ పంచాయతీ పరిధిలోని తునకల సంఘం గిరిజన కాలనీలో మంగళవారం దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 70 మందికి పైగా ఈ కార్యక్రమాన్ని చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పేదలకు సేవ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయతగా పలకరించి దుప్పట్లు ఇచ్చారు. అనంతరం బొబ్బేపల్లి మాట్లాడారు. ప్రతి సంవత్సరం పుట్టినరోజు నాడు పేదలకు సేవ చేస్తామన్నారు. గ్రామస్తులు సహకారంతో ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అధికార పార్టీ నాయకులు లక్ష్మీ ప్రసాద్, మౌలాలి, రవీంద్ర, శివ, రామయ్య, బద్రి తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని భీమవరం, కంద్రిక, పొంగూరు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెసర, మినుము, వేరుశనగ పంటను పరిశీలించారు. ఇందులో పెసర, మినుము, ఒక నెలరోజుల పైరు కొంచెం వర్షాభావం వలన ఉన్నందువలన రైతులు జ్ఞానో యూరియా లేదా 19-19-19 పిచికారీ చేసుకోవాలని తెలిపారు. వేరుశెనగ పంటలో వేరు కుళ్ళు తెగులు ఎక్కువగా ఉన్నది దీని నివారణకు కార్బన్డిజం లీటర్‌కు 2గ్రాములు, లేదా హెక్స కోనజోల్ లఅటర్‌కు 2గ్రాములు ఎకరాకు పిచికారి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నంది మండలం కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ సహాయకులు ప్రవీణ్, సాయి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంఓ డాక్టర్ ఉషాసుందరి సేవలు అమోఘం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆర్ఎంవో డాక్టర్ ఉషాసుందరి ప్రజలకు అందించిన సేవలు అమోఘమని, అధికారిణిగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారని ఇన్‌చార్జ్ జిల్లా హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషారత్నం కొనియాడారు. సోమవారం డాక్టర్ ఉషాసుందరి ఉద్యోగవిరమణ గావించగా హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఉద్యోగ విరమణ సన్మాన సభకు ఆమె అధ్యక్షత వహించి ప్రసంగించారు. డాక్టర్ ఉషాసుందని విధుల నిర్వహణలో అత్యంత చిత్తశుద్ధి కలిగిన అధికారిణి అని, నిబద్ధతతో వ్యవహరించారని, కోవిడ్ సమయంలో సాహసోపేతంగా రేయింబవళ్ళు ప్రజలకు సేవలందించారని, దశాబ్దకాలంగా ఆత్మకూరు హాస్పిటల్ ఆర్ఎంవోగా అంకితభావంతో విజయవంతంగా విధులు నిర్వహించి సేవలందించారని, వివాదరహితురాలని ఆమె శ్లాఘించారు. వైద్యులు, సిబ్బందితో మమేకమై పని చేసేవారని, అందరికి చేదోడువాదోడుగా ఉండేవారని ఆమె పేర్కొన్నారు. సమయపాలన పాటించడంలో ఆమెకుఆమెయే సాటి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని నందిగంలో ప్రభుత్వ వైద్యాధికారిణిగా ఉద్యోగప్రస్థానం ప్రారంభించి నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టి వైద్యాధికారిణిగా, ఆర్ఎంవోగా నెల్లూరు, కావలి, ఆత్మకూరులో పనిచేసి 37సంవత్సరాల పాటు వైద్యసేవలందించి సమర్ధవంతమైన పాలనసాగించి ఉద్యోగవిరమణ గావించారు. ఆమె శేషజీవితం ప్రశాంతంగా సాగాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, ఉద్యోగవిరమణానంతరం ప్రజలకు వైద్యసేవలందించాలని డాక్టర్ శేషారత్నం కోరారు. హాస్పిటల్ ఇన్‌చార్జ్ సూపర్నెంట్ డాక్టర్ మునికృష్ణ,




ఏవో శ్రీనివాసరావు, డాక్టర్ బాలాజీ, కంటివైద్యనిపుణులు డాక్టర్ షబానా, డాక్టర్ ఉషాసుందరి భర్త డాక్టర్ శివకుమార్, పలువురు వైద్యాధికారులు ప్రసంగించారు. డాక్టర్ ఉషాసుందరి గుణగణాలను, ఉదాత్తస్వభావాలను, అపారఅనుభవంతో అందించిన సేవలను, ఆర్ఎంవోగా సాగించిన నిర్వహణా విధులను కొనియాడారు. అనంతరం డిసిహెచ్, సూపర్నెంట్, పలువురు డాక్టర్‌లు, సిబ్బంది డాక్టర్ ఉషాసుందరి, డాక్టర్ శివకుమార్ దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు, కానుకలతో ఘనంగా సన్మానించి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు పట్టణానికి చెందిన వైద్యులు డాక్టర్ జి.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ అరుణ, డాక్టర్ షకీలా, అర్బన్‌పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ షేక్ అస్మా, న్యాయవాది కె.వి.శేషారెడ్డి, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, శ్రీరామానాట్యమండలి కార్యవర్గసభ్యుడు దేవరపాటి చిన్నబాబు, వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ నర్శింగ్‌సూపర్నెంట్ భూలక్ష్మి, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయాలి : ఎంపీ వేమిరెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువచేసి జిల్లాని ముందు వరుసలో ఉంచాలని పార్లమెంటు సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెండవ దిశ కమిటీ మీటింగ్ నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం కమిటీ చైర్మన్ మాట్లాడుతూ.. పథకాల అమలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకొని వచ్చినట్లయితే తక్షణమే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకార అందిస్తానని ఆయన అన్నారు. దిశ సమావేశంలో పలు అంశాలపై కూలంకషంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 1513 చౌకధరల దుకాణాల ద్వారా 7,21,524 మందికి రేషన్ కార్డు అందజేయడం జరిగిందన్నారు. భూసార పరీక్షలు 31,231 నిర్వహించడం లక్ష్యం కాగా ఇప్పటివరకు 29,714 శాంపిల్సు కలెక్ట్ చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ వినియోగానికి 5700 మంది రైతులకు అందించడం జరిగిందన్నారు. గ్రామీణ మౌలిక వసతుల ఫండ్ కింద 24 ప్రాజెక్టును చేపట్టడం జరిగిందని దానికి 30 కోట్ల రూపాయలు అంచనా జరిగిందన్నారు. జిల్లాలోని 2934 అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 89,577 మందికి ఇల్లులు మంజూరు చేయగా 25640 ఇల్లులు పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 9మెగా ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు ఉన్నాయని, 33 లార్జ్ పరిశ్రమలు ఉన్నాయని తద్వారా సుమారుగా 19 మందికి ఉపాధి లభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రజలలో అవగాహన కల్పించి, లబ్ధిదారుల సంఖ్య పెంచాలని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడిగిన వెంటనే కొన్ని పనులను రోడ్లను మంజూరు చేయించిన పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ.. ప్రైమ్ మినిస్టర్ ఉజ్వల యోజన కింద మరింత మందిని చేర్చే విధంగా అవకాశం ఉంటే ప్రతిపాదన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దానికోసమే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం అర్హులైన అందరికీ అందాలన్నారు. గతంలో జరిగిన దిశ మీటింగ్‌కు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టులను అదే విధంగా ఈరోజు జరిగిన దిశ మీటింగ్ సంబంధించి యాక్షన్ టేకెన్ నివేదికలను త్వరితగతిని అందజేయాలన్నారు. సర్పంచ్ రాజకుమారి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఆ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమంలో సుమారు 18 అంశాలలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం జరుగుతుందని ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకుని వెళ్లాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, జిల్లా పరిషత్ సీఈఓ మోహన్ రావు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా ఏపీ పింఛన్ల పథకం : ఎమ్మెల్యే సోమిరెడ్డి




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలంలోని ఇస్కపాళెం గ్రామంలో 'ఏపీ పింఛన్ల పథకం దేశానికి దిశానిర్దేశం చేస్తోంది. ప్రతి లబ్ధిదారుని జీవితంలో వెలుగులు నింపేలా టీడీపీ కూటమి ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తోంది' అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఇస్కపాళెం గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. ఒక్కో లబ్ధిదారునికి ఏడాదికి రూ.48 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు నేరుగా చేతిలోకి డబ్బులు వస్తున్నాయి. వృద్ధులు, వితంతువులకు ఇవ్వబడుతున్న రూ.4వేల పింఛన్ వెనుక ఎన్టీఆర్ విసిరిన రూ.30 ముక్కయే ప్రేరణ. ఆ వితరణను చంద్రబాబు దశలవారీగా విస్తరించి, సామాజిక న్యాయానికి ముడిపెట్టారు' అని గుర్తు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో నాశనం అయిన సంక్షేమ వ్యవస్థలు ఇప్పుడు తిరిగి గాడిలో పడుతున్నాయని ఆయన తెలిపారు. 'రూ.3వేల నుంచి రూ.4 వేలకి పింఛన్‌ను ఒకే సారి పెంచిన ఘనత చంద్రబాబుదే. దేశంలో ఏ ప్రభుత్వానికి ఈ స్థాయిలో పింఛన్ ఇవ్వడమన్న చరిత్ర లేదు. బీహార్‌లో ఇప్పటికీ కేవలం రూ.400మాత్రమే ఇస్తున్నారు. ఎన్నికల వేళ అది రూ.1100కి పెంచారు,' అని తెలిపారు. రాష్ట్రంలో సంవత్సరానికి రూ.33వేల కోట్లు పింఛన్లకే వెచ్చింపజేస్తున్న టీడీపీ కూటమి. వితంతువులకు కొత్తగా ఈనెల నుంచే పింఛన్ ప్రారంభం. మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ ఉచిత ప్రయాణ సదుపాయం ఆగస్టు 15 నుంచి. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి తల్లికి గౌరవం. అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు రూ.20వేలు నేరుగా ఖాతాల్లోకి. సర్వేపల్లి నియోజకవర్గంలో రూ.121 కోట్లతో అభివృద్ధి పనులు. ఇస్కపాళెం పంచాయతీకే రూ.4 కోట్ల లబ్ధి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి రూ.6లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. నారా లోకేష్ ఆధ్వర్యంలో లక్షలాది ఉద్యోగ అవకాశాలు యువతను ఎదుర్కొంటున్నాయి. అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికే మార్గదర్శకంగా నిలుస్తోంది,' అని తెలిపారు. చివరిగా జగన్ పాలనపై విమర్శలు చేస్తూ, 'జైలును పరామర్శిస్తూ కాలం గడిపే నేత జగన్ అని పేర్కొన్నారు. పాలనకు దూరంగా, ప్రజల బాధలకు విరుద్ధంగా ఆయన నడుపుతున్న విధానం వైఫల్యం' అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు, లబ్ధిదారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. పింఛన్ పొందిన వారు ఆనందంతో సోమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమతుల ప్రకారమే నిర్మాణాలు జరిగేలా పర్యవేక్షించండి : కమిషనర్




**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న నూతన భవన నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతించిన మేరకే జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కమిషనర్ మంగళవారం స్థానిక 17వ డివిజన్ చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు పరిసర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ భవనాల నిర్మాణాలను కమిషనర్ పరిశీలించారు. నిర్మాణాలకు సంబంధించిన అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. భవన నిర్మాణం ప్రాంతంలో అనుమతుల నమూనాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని యజమానులకు సూచించారు. అనంతరం స్థానిక 23వ డివిజన్ కల్లూరుపల్లి రోడ్డు బాబు జగ్జీవన్ రావు కాలనీ ప్రాంతంలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఫిర్యాదును పరిష్కరించేందుకు కమిషనర్ పర్యటించారు. భవనానికి సంబంధించిన కొలతలను వేయించి, అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేసి సరిపోల్చారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్, రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


నేటి దినపత్రిక సూర్య



## విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, అనంతసాగరం, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిడిఐ ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


# డెంగ్యూ వ్యాధిపై అవగాహన అవసరం

**డీఎం అండ్ హెచ్ఓ వి.సుజాత వెల్లడి**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జాతీయ డెంగ్యూమాసోత్సవాలనుపురస్కరించుకొని జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుండి మంగళవారం సంతపేట గుప్తా పార్కు వరకు జాతీయ డెంగ్యూ మాసోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించి, అనంతరము మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి.సుజాత మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజిప్టయ్ అనే టైగర్ ఆడదోమ కుట్టడం ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందుతుందని, కంటి నొప్పి, కంటి వెనుక భాగంలో నొప్పి, కండ్లు ఎర్రబారటం, కండరాల నొప్పులు జుట్టు ఊడిపోవడం చర్మంపై గుండ్రటి ఎర్రటి మచ్చలు, వాంతుల తోకూడిన తీవ్ర మైన జ్వరం లక్షణాలు కలిగి ఉంటుందని పగటిపూట కుట్టే ఈ దోమ ద్వారా 7 నుండి 10రోజుల్లో వ్యాధి లక్షణాలు బయటపడతాయని వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్య శాలలో సంప్రదించి పరీక్షలు చేయిం చుకుని తగిన చికిత్స సకాలంలో తీసుకుంటే ఈ వ్యాధి నయమవుతుందని తెలియజేశారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ డెంగ్యూ నివారణ కొరకు నియంత్రణ కొరకు నిర్మూలన నిబద్ధతతో పనిచేస్తుందని దానికి ప్రజల సహకారం పూర్తిగా అందించాలని, నివారణే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం జిల్లా మలేరియా అధికారిణి వి.హుస్సేనమ్మ మాట్లాడుతూ.. ఈడెంగ్యూ నివారణకు చెక్, క్లీన్, కవర్ అనే మూడు పద్ధతులను పాటించాలని 1.ఇంటి చుట్టుపక్కల దోమలు ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో చూడాలని, 2.అటువంటి నీటి నిల్వలను శుభ్రం చేయించడం ద్వారా తొలగించాలని, 3.నీరు నిల్వ ఉండే తొట్టెలు డబ్బాలు వంటి వాటిపై మూతలు ఉంచాలని ఈ మూడు పద్ధతులను తప్పకుండా పాటించాలని తెలియజేశారు. ఈ వ్యాధి నివారణకు దోమల కుట్టకుండా, పుట్టకుండా చూసుకోవాలని, వ్యాధి లక్షణాలు కనపడిన వెంటనే తగిన చికిత్స తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలీ మాట్లాడుతూ.. డెంగ్యూ వ్యాధి కొద్ది మందికి మాత్రమే ప్రమాద ఫలితం అని మిగతా ఈ వ్యాధి నుండి కోలకొనుటకు అవకాశం ఉంటుందని సరి అయిన నివారణ మార్గాలు పాటిస్తే ఈ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలియజేశారు. అనంతరం సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు ఇంటి పరిసరాలలో దోమలు లార్వాలు పెరిగే ప్రదేశాలు వాటి నిర్మూలన విధానాన్ని ప్రదర్శన ద్వారా ఆశాలకు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కె.కనకరత్నం, వి.నాగార్జున రావు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్లు, అర్బన్ పురుష ఆరోగ్య కార్యకర్తలు, ఫైలేరియా కార్యాలయ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా ఆటో కార్మిక సంఘం 6వ మహాసభలు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం 6వ జిల్లా మహాసభలు మంగళవారం బుచ్చిరెడ్డిపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం నందు జరిగింది. ఈ మహాసభలలో ముందుగా సిఐటియూ జెండాను ఆటో కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజ్ ఫర్ అహ్మద్ ఆవిష్కరించి మహాసభలు ప్రారంభించారు. అంతకు ముందు ఆర్టీసీ బస్టాండ్ నుండి అంబేద్కర్ భవనం వరకు 500 ఆటోలతో ఆటో ర్యాలీ జరిగింది. ఈ మహాసభలలో ముఖ్యఅతిథిగా కామ్రేడ్ ముజ్ ఫర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం వాహన మిత్ర పథకం ద్వారా 15000 ఇస్తానన్నటువంటి వాగ్దానం ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఆటోలకి కూడా టోల్గేట్లు విధించి డబ్బు వసూలు చేసే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇది చాలా దుర్మార్గమైనటువంటి చర్యని రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మికులపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 21 ప్రకారం ఆర్టిఏ ఆఫీసులో వాహనాలు అందిచే అన్ని రకాల సేవలపై 100శాతం ఫీజులు పెంచి కార్మికులయొక్క నడ్డి విరుస్తుందన్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ఆటోలకి ఫిట్నెస్ సర్టిఫికెట్లు ఇచ్చేటటువంటి విధానాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించి సెన్సార్ పద్ధతి ద్వారా దీన్ని అమలు చేసేటటువంటి ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఇది ఆర్టిఏ అధికారుల పర్యవేక్షణలోనే జరగాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. ఆటో కార్మిక సంఘం 6వ జిల్లా మహాసభలను బుచ్చిరెడ్డిపాలెంలో జరపడం చాలా సంతోషదాయకమని అట్లాగే కార్మికులు భవిష్యత్తులో ఎదుర్కొనేటటువంటి అన్ని రకాల ప్రజా వ్యతిరేక పోరాటాలకి ముందుండాలని పిలిపించారు అంతేకాకుండా జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెలో ఆటో కార్మికులు టైర్ బంద్ చేసి పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలిపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం భారతదేశ కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లెబర్ కోడ్ లుగా కుదించి కార్మికులు కట్టు బానిసలుగా



చేసేటటువంటి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే దానికి రాష్ట్ర ప్రభుత్వం తానా తందానా అంటుందని విమర్శించారు. ఈ యొక్క చర్యను వెంటనే విరిమించుకోవాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక చట్టాల అమలు చేయాలని, ఈ మహాసభల్లో డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. ఆటో కార్మికుల సంఘటి తంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మికులపై విధిస్తున్న పోలీసు ఈ చలనాలు అలాగే ఫైన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభ అనంతరం 27 మందితో నూతన ఆటో జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా కే.సురేష్ మారుబోయిన రాజా ట్రెజరర్‌గా బాబురావు మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. 11మంది ఆఫీస్ బ్యారర్స్, 13 మంది జిల్లా కమిటీ సభ్యులతో నూతన కమిటీ ఎన్నుకోవడం ఈ జిల్లా కమిటీకి గౌరవాధ్యక్షులుగా టీవీవీ ప్రసాద్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా నుండి నలుమూలల నుండి ఆటో కార్మికులు 300మంది ప్రతినిధులు పాల్గొని ఈ మహాసభలను జయప్రదం చేశారు. ఈ మహాసభలు జయప్రదం చేసిన బుచ్చి మండల సిపిఎం పార్టీకి, సీఐటీయూకి ఆటో కార్మికులందరికీ నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గురునాథం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్లాడి గోపాల్, ఆ మండల ఆటో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మా భూమిని అక్రమించేందుకు కుట్ర



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** మా భూమిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆయన తమ్ముడు కాజేయ డానికి ప్రయత్ని స్తున్నారని. తన భూమి తనకు దక్కేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ స్పందించి తగిన న్యాయం చేయాలని జలదంకి మండలంలోని గట్టపల్లి చింతల పాళెం గ్రామానికి చెందిన గారపాటి సదాశివరావు కోరారు. నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ రీ డింగ్ రూమ్ లో ఆయన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ.. తాను, తన తండ్రి తెలుగుదేశం పార్టీకి చెందిన వారమని చెప్పారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలో ఉంటున్నానని చెప్పారు. జలదంకి మండలంలోని చింతల పాలెం గ్రామంలో 11 సర్వే నంబర్లలో తమకు 88 ఎకరాల భూమి ఉందని చెప్పారు. అందులో మామిడి తోటను తనతో పాటు కుటంబసభ్యులు సాగుచేసుకుంటున్నారన్నారు. కృష్ణజిల్లాకు చెందిన తలసిల వెంకీ నరసింహారావుకు తనకు మధ్య ఆర్థిక లావాదేవీల సమస్య తలెత్తింద న్నారు. దీంతో నరసింహారావు రౌడీలతో తనపై దాడి చేయించాడని ఆరోపించారు. గత సంవత్సరం కిడ్నాప్ కూడా పాల్పడ్డారని ఆరోపించారు. మామిడితోట విషయమై పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశామన్నారు. డీఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. పోలీసులు ఇది ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సంబంధించిన అంశంమని చెప్పారన్నారు. దీంతో ఎమ్మెల్యే కాకర్లను కలువగా, ఈ భూమి విషయం నా మనుషులు చేత విచారణ చేయిస్తామని చెప్పారన్నారు. ఆయన తమ్ముడి కలిసిన ఇదే సమాధానం వస్తుందన్నారు. మా మామిడి తోటలో 36 లక్షల విలువైన మామిడి కాయలను కోశారని ఆరోపించారు. చివరకు తమ భూమిని కాజేయాలనలని ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.

# జగన్ పర్యటనను విజయవంతం చేయండి

▶ మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసరెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఈనెల మూడో తేదీ నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా వైయస్సార్సీపి అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో మండల నాయకులు కార్యకర్తలు జగన్మోహన్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మండల వైసీపీ కన్వీనర్ రేవ నూరి శ్రీనివాసరెడ్డిపిలుపునిచ్చారు. వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసిన నేపథ్యంలో పరామర్శించేందుకు విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా రేవనూరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. వైయస్సార్సీపి నాయకులను ఈ కూటమి ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేయడం చాలా దురదృష్టకరమని, మీ అహంకార భావంతో వైయస్సార్సీపి నాయకులను కార్యకర్తలను భయపెట్టలేరని ఆయన ఎద్దేవా చేశారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు. జగన్మోహన్ రెడ్డి ఒక పిలుపుతో నాయకులు కార్యకర్తలు ఆయన వెంట నడవడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కావున మండలం నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వెళ్లి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# చిల్డ్రన్స్ పార్కు రూపు రేఖలు మారుస్తా : మంత్రి నారాయణ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సువిశాల ప్రదేశంలో ఏర్పడిన చిల్డ్రన్స్ పార్క్‌ను మరింతగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. మంగళవారం చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి నారాయణ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్ లతో కలిసి చిల్డ్రన్ పార్క్ ను పరిశీలించారు. పార్క్ మొత్తం కలియతిరిగి అక్కడ ఉన్న పాదచారులు, చిన్నారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. చిల్డ్రన్స్ పార్కుకు కావలసిన వసతుల గురించి పరిశీలించామని, 14 ఎకరాల్లో విస్తరించి ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌ను మరింతగా అభివృద్ధి చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమిస్తామన్నారు. వారి సూచనలు సలహాల మేరకు అందరితో చర్చించి పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు మరింత ఆహ్లాదాన్ని అందిస్తామన్నారు. చిల్డ్రన్స్ పార్కును స్వయంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు వచ్చిన వర్ష్యూషా గ్రూపును మంత్రి అభినందించారు. కన్సల్టెన్సీ నివేదిక అందిన వెంటనే వర్ష్యూషా గ్రూపు, పార్కు అభివృద్ధి కమిటీ, మున్సిపల్ కార్పొరేషన్ అందరితో చర్చించి అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో జిల్లాకే తలమానికంగా ది బెస్ట్ పార్కుగా చిల్డ్రన్స్ పార్క్ ను అభివృద్ధి చేస్తామన్నారు.

# శాంతిభద్రతల సమస్య సృష్టించడానికే జగన్ రెడ్డి జైలు యాత్రలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యేగా, మంత్రిగా దుర్మా ర్గాలు, పాపాలు చేసి జైల్లో ఉన్న గోవర్ధన్ రెడ్డిని పరా మర్శించేందుకు ఎల్లుండి రఫ్ఫా రఫ్ఫా పార్టీ అధ్యక్షుడు జగన్ రెడ్డి నెల్లూరు వస్తున్నారని, కేవలం శాంతి భద్రతల సమస్య సృష్టించడానికే జగన్‌రెడ్డి జైలు యాత్రలు చేస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యు లు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెంటపాళ్లలో బెట్టింగ్ రాయుడు నాగ మల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు వెళ్లి ముగ్గురి ప్రాణాలను బలిగొన్నాడని, మూడు కార్లు, 100 మంది జనానికి అనుమతి తీసుకుని 9 గంటల పాటు 80 కిలోమీటర్లు ర్యాలీ చేశాడన్నారు. 680 మందికి పైగా పోలీసులతో భద్రత కల్పించినా.. మూడు ప్రాణాలను తీసుకున్నాడన్నారు. జగన్ రెడ్డి కారు కింద సింగయ్య ప్రాణం నలిగిపోతే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లాలనే మానవత్వం కూడా చూపలేదన్నారు. సింగయ్య శరీరాన్ని రోడ్డు పక్కకు ఈడ్చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లిపోయాడన్నారు. ఎల్లుండి నెల్లూరులో పాతిక మందితో పరామర్శకు అనుమతి తీసుకున్నారని, మరోవైపు తలసిల రఘురాంని వారం రోజులుగా నెల్లూరులో పెట్టి ప్రతి నియోజకవర్గానికి టార్గెట్లు పెడుతున్నారన్నారు. అన్ని నియోజకవర్గాల నుంచి 70వేల మందిని సమీకరించాల ని లక్ష్యాలను విధిస్తున్నారని, ఎంత ఖర్చు అయినా పెట్టండి.. రౌడీలను, గంజాయి బ్యాచ్‌ను తీసుకురావాలని నియోజకవర్గ ఇన్‌చార్జిలకు ఆదేశాలు ఇస్తున్నారన్నారు. నెల్లూరులో కూడా రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌తో రఫ్ఫా రఫ్ఫా ఆడించాలనుకుంటున్నారా.. అని ప్రశ్నించారు. అడ్డంగా దోచుకున్న సొత్తు ఉందని, డబ్బు వెదజల్లి జనా ల్ని పోగేసి అమాయకులను చంపుతారా.. జాతీయ స్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారాలు బయటపడుతుండటంతో జగన్ రెడ్డి వెన్నులో వణుకుపుడుతోందన్నారు. లిక్కర్ స్కామ్‌ను డైవర్ట్ చేసేందుకే పిచ్చి మాటలతో పిచ్చి ర్యాలీలు చేస్తున్నాడన్నారు. సీఎంగా ఉన్నప్పుడు ఏరోజూ క్వాంటమ్ వ్యాలీ లాంటి ఆలోచనలు చేయలేదని, అమరావతి, పోలవరంను విస్మరించాడన్నారు. ఇప్పుడు అవన్నీ విజయవంతంగా సాగుతుండటం, ప్రధాని నరేంద్ర మోదీ రెండుసార్లు రాష్ట్రానికి వచ్చి చంద్రబాబు నాయుడి కష్టాన్ని పొగడటాన్ని జగన్ రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నాడన్నారు. పులివెందుల ఫ్యాక్షన్ రాజకీయాన్ని రాష్ట్రమంతా విస్తరించాలనుకుంటే కుదరదని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్నంతకాలం ఫ్యాక్షన్ రాజకీయాలను సహించబోరన్నారు. కడపలోనే ఏం చేయలేని స్థితిలో జగన్ రెడ్డి ఉన్నాడన్నారు. మద్యం కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డికి సహ ముద్దాయిగా ఉన్న వ్యక్తి ఐదు రోజుల క్రితం పంటపాళెంలో టీడీపీ నాయకుడు శ్యాంరెడ్డిని పొడిచి చంపబోయాడన్నారు. తీవ్రగాయాల పాలైన శ్యాంరెడ్డి చావు అంచుకు వెళ్లివచ్చాడన్నారు. డాక్టర్లు గంటల తరబడి శస్త్రచికిత్సలు చేసి కాపాడారని, ఇటువంటి వారిని ఇంకా ప్రోత్సహించేందుకే ప్రశాంతమైన ప్రాంతాల్లో గందరగోళం సృష్టించడానికి వస్తున్నారా.. అని ప్రశ్నించారు. రెంటపాళ్లలో చేసినట్టు ఇక్కడ కూడా రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం.. అంటే పోలీసులు చూస్తూ ఊరుకోరు.. తాటతీస్తారని గుర్తుంచుకోండన్నారు. జగన్ రెడ్డి లాంటి క్రిమినల్ మనస్తత్వం కలిగిన వ్యక్తిని సీఎంగా చూడటం తెలుగు ప్రజల ఖర్మ అన్నారు. కోవూరు నాయకుడి సంగతేందో ప్రజలందరికీ తెలుసని, చంద్రబాబు నాయుడితో పాటు ఆయన తండ్రి పేరు ఎత్తే అర్హత కోవూరు నేతకు లేదని గుర్తుంచుకోవాలన్నారు. నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందని హితవు పలికారు. జైలు వద్దకు వెళ్లి గోవర్ధన్ రెడ్డి అందాలను పొగుడుకుని వెళితే.. మాకెలాంటి అభ్యంతరం లేదని, చీమకు నష్టం జరిగినా ఊరుకోబోమన్నారు. వైసీపీ నేతలు అతిగా ప్రవర్తిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు.